
# గోపాలం కథ




"నాకు కథ రాయటం చేతకాదు" అన్నాడు గోపాలం.

"పోన్లెద్దురూ. అందరికీ అన్నీ చేతై ఓటాయా? ఒంటి గంటైపోయింది. పడుకోండి" అంది రాధ.

"అలా కాదులే" అని గోపాలం ఏదో ఆలోచనలో పడ్డాడు.

"ఏం అలవాట్లో! దేవుడిచ్చిన జనపోగస్ని అసలు నిసలైన పొగగొట్టంగా చేసేశారు సిగరెట్లతో. ఏదో ఒక పని. నిద్దరక్కర్లేదు" అని రాధ బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి మళ్ళీ పడుకుంది.

ఏప్. ఏధవది, కథ రాయడమంటే గోపాలానికి మొదటినుంచీ చుక్కెదురు. ఎన్ని పుస్తకాలు చదివినా పట్టుమని పది లైన్లన్నా ఓ ఆకర్షణీయమైన కథా వస్తువుగా రూపొందించలేకపోయాడు. అసలు ఎంత ఆలోచించినా కథ తట్టనే తట్టకపోయె. ఈవేళ తెగించి ఏదో ఒక కథ వ్రాసి పారెయ్యాలని మొండి పట్టు పట్టి కూర్చున్నాడు. పదింటి నుంచీ ఒంటి గంట దాకా శ్రమపడి మూడు పేజీలు నింపాడు. ఆ మూడు పేజీలలో అతను వ్రాసిన దాని సారాంశం ఇది: చంద్రశేఖరం ఓ పెద్ద థింకర్. ఇంటర్మీడియేట్ చదువుతున్న చంద్రశేఖరానికి లెక్చరర్లందరి దగ్గరా బాగా చనువు. అతను క్లాసులో మొదటి వరస విద్యార్థి కావటమే కాక, కాలేజీ సాంస్కృతిక కలాపాల్లో పాల్గొంటూ ఉండటం వల్ల అందరికీ అతనంటే అంతో ఇంతో విశేషాభిమానం. అన్ని సబ్జెక్టులలోనూ స్వయంగా ఆలోచించి తెలుసుకున్న విషయాలు అన్నరు పేపర్లలో సమయానుసారం ప్రకటించి లెక్చరర్ల మెప్పుకోలుకు పాత్రుడైనాడు.

ఒక రోజున అతను ఒక చిన్న పద్యం వ్రాశాడు — హరినందనుఁ బరిమార్చెను హరినందను పక్షమూని హరి రాముండై, హరినందనుఁ దా బ్రోచెను హరినందను దునుముబంది హరికృష్ణుండై.

'హరి' అనే పదానికి విష్ణువు, సూర్యుడు, ఇంద్రుడు అని ఉన్న నానార్థాలు అధారంగా చిన్నతనంలో కృష్ణ శతకంలో చదువుకున్న 'దివిజేంద్రసుతుని' అన్న పద్యాన్ని ఆలంబనంగా తీసుకొని అంతకంటే కాంప్లికేటెడ్‌గా పై పద్యాన్ని వ్రాశాడు. ఆ పద్యాన్ని తెలుగు లెక్చరరు గారైన శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారికి చూపించాడు. 'రస కావకయున్ తాం గాంచగల' సత్యనారాయణగారు తద్వారా చంద్రశేఖరంలో ఉన్న నిశిత ఆలోచన, లేని శక్తుల స్వరూపం కూడా చూడగలిగారు. ఆయన ఇలా అన్నారు: 'ఒరేయ్! నీ పద్యం చాలా బాగానే ఉంది. కానీ, నాకు చూడ నీది విజ్ఞాన ద్యుత్పథం గానీ కళాపథం కాదనిపిస్తుంది. నీ కున్న ఛందోపరిజ్ఞానంతో రసోత్పత్తి సాధించి చక్కని కవిత్వం చేసేవాడివి, నీకే కళా జిజ్ఞాస ఉండి ఉంటే. నీలోని శక్తి మరోక రకం. దేవుడు అన్నీ అందరికీ ఇవ్వడురా!'"

తను ఏం వ్రాశాడో చూడకుండా ఇప్పుడు రాధ కూడా దగ్గర దగ్గర అదే మాట అన్నది. ఈ రెండు సంఘటనలనూ సమన్వయించుకుంటూ గోపాలం తనకు నిజంగానే కథ వ్రాయటం రాదేమో అనుకున్నాడు. కానీ, ఊరుకున్నాడా? లేదు. కాస్త బాధపడ్డాడు. పోనీ, పడి ఊరుకున్నాడా? అదీ లేదు. లేచి నిలదొక్కుకున్నాడు. చంద్రశేఖరం గురించి ఆలోచన మళ్ళీ మొదలెట్టాడు; వ్రాయటం సాగించాడు.

చంద్రశేఖరం సత్యనారాయణ గారు సెలవిచ్చిన విషయం స్పోర్టివ్‌గానే తీసుకున్నాడు. అతను ఇంటర్మీడియేట్ తర్వాత వాల్తేరులో కెమిస్ట్రీ ఆనర్సూ, ఎమ్. ఎస్‌సి. పూర్తి చేసి వైజ్ఞానిక వృత్తిని చేపట్టి ప్రవాసాంధ్రుడుగా స్థిరపడ్డాడు. చిన్నతనంలో నేర్చుకున్న సంగీతం, మృదంగం, కవిత్వం— అన్నిటిలోనూ ఇతోధికంగా కృషి సాగిస్తూ ఉన్నాడు.

సంగీతంలో చాలా కొత్త రాగాలను కల్పిస్తూ ఒక పరిశోధనాత్మక సంకలనం తయారుచేసి ప్రొఫెసర్ సాంబమూర్తి గారికి పంపించాడు. కొత్త రాగాలతో కీర్తనలు ప్రచారం చేద్దామనే ఉద్దేశ్యంతో లిరిక్స్ కూడా చేశాడు. పై

**తూములూరి ఆదిలక్ష్మి కామేశ్వరి**

సంకలనంతోపాటు గానమూర్తి, ధవళాంబరి రాగాల సమ్మేళనంతో ఏర్పరిచిన గాన ధవళాంబరి అనే రాగంలో స్వర కల్పన చేసి ఈ క్రింది సాహిత్యాన్ని (లిరిక్‌ని) ఇంకార్పొడించాడు.

ఆద్యంతరహితవగు నిను పొగడగ
ఆదిశేషునకు నైనను వశమే!
వేద్యంబుగ భాషిర్ణవయుతుడై
వేయిపడగలతో వెల్గొయుండియు
విశ్వనాథుడగు నారాయణునకు
విశ్రమంబు నిచ్చెడు ఘనుడైనను
విశ్వ విస్తృతంబగు నిను దెలియునె
విదిత గాన ధవళాంబరీ జనని—

సాంబమూర్తి గారు సహృదయంతో చంద్రశేఖరాన్ని అభినందిస్తూ ఒక ప్రశంసాపత్రం పంపించారు. అంతటితో తృప్తిపడక చంద్రశేఖరం తన సంకలనాన్ని 'గాన భాస్కర' బిరుదాంకితులైన ఒక మహా సంగీత పాటకుని వద్దకు పంపాడు.

భాస్కరులు తమ ఖర కిరణ ప్రచండ ప్రకాశయుత ధోరణిలో మొహం మెచ్చుకు ఏవో రెండు ప్రశంసలు పారేస్తూనే చివరకు 'చక్కని రాజమార్గము లుండగా సందుల గొందుల దూర నేటికి' అన్నారు. ఇంకో గాన సుధాకరులు చల్లచల్లగా అదే ధోరణిలో సెలవిచ్చారు.

చంద్రశేఖరం 'తాళాలూ, గతులూ' కూడా పరిశీలించి మృదంగ వాద్య విధానంలో కొత్త నడకలు ప్రతిపాదిస్తూ ఒక వ్యాసం తయారుచేసి ఓ 'మృదంగ వాద్య చక్రవర్తి'కి పంపించాడు. చక్రవర్తుల వారు తమ గురువుగారి, వారి గురువుగారి గురువుగారి, ఇంకా గారిగారి నుండి వస్తున్న సాంప్రదాయికతను ఉట్టంకిస్తూ ఈ వెర్రి పోకడలు అన్నం పెట్టే విద్యలు కావంటూ, ఇట్లాంటి వాళ్ళను ఉద్దేశించే ఇంగ్లీషు వాళ్ళ పెద్దలు 'ఐడిల్ మాన్స్ బ్రైన్ ఈజ్ ఎ డెవిల్స్ వర్క్ షాప్' అన్నారేమో అంటూ కాస్త గట్టిగానే దరువులు వాయించారు.

చంద్రశేఖరం భగవద్గీతలో శ్లోకాల్ని శ్లోకానికి పద్యం చొప్పున ఆటవెలదులలో అనువదించాడు. వెలయాలి అయినా పరమాత్మయందు మనసు లగ్నం చేసి మోక్ష ప్రాప్తి పొందగలిగినది అన్న భగవద్గీతాంతర్గత ప్రసక్తిని ఆధారం చేసుకొని తన రచనలు ఆటవెలదులుగా రూపొందించాడు. మొదటి నాలుగు అధ్యాయాలనూ ఆ విధంగా తెలుగుచేసి ఓ 'కవిరాజ కంఠీరవుల'ను కలుసుకొన్నాడు. 'కరికి లంఘించు సింగంబు కరణి' వారు చంద్రశేఖరం ఏం వ్రాశాడో చూడకుండానే 'భగవద్గీత అంటే ఏమిటనుకున్నావయ్యా? దానికి శంకరుల వారు వ్రాసిన వివరణను చదివి అవగాహన చేసుకో. ముక్కలు ముక్కలు వ్రాసేస్తే సరిపోతుం దనుకున్నావా? ఈ కాలం చదువుల మహాత్యం ఇలా ఏడుస్తోంది. నీ పాటి ఆలోచన మా కెవరికీ రాలేదనే అనుకుంటున్నావా! అది ఎంత హాస్యాస్పదంగా తయారౌతుందో తెలుసుకున్నాం కనకే మే మెవ్వరం అటువంటి పని చెయ్యలేదు. ఏదో నీ ఆనందానికి వ్రాసుకుంటే నీ ఇష్టం కానీ, ఇదేదో బృహత్కార్యం అనీ, ప్రచురించాలనీ ఆలోచనలు పెట్టుకోకు' అన్నారు.

చంద్రశేఖరం కందపద్య లక్షణం మీద కొంత పరిశోధన చేశాడు. నవ కందం అనే పద్యానికి రూపకల్పన చేశాడు. నవకందం లక్షణాన్ని ఓ నవకందంతో ఈ విధంగా ప్రతిపాదించాడు:

కంధముబోలు నవ కంద
మందునుగా భజన నలము లందరి, మాత్రల్
పొందుగ 'ద్వాదశ' 'వింశతు'
లొందున్ తుది గురువు జగణ
మొప్పును బేసిన్.

గణాలు తెగకుండా మాత్రలు సరిపడి ఉండే పద్యరూపాన్ని ఇలా చూపించాడు:

గణములే తెగకయును నవ
గుణము తానుగా తెలిపెడు క్రొత్త నడకలో
గణముల యందలి మాత్రా
గుణమున రాజిల్లు పద్య గుణమును కనరే!

అన్నాడు. కాని, పాపం, ఎవరూ కనలేదు. పూర్తి ప్రతిపాదనను ఒక వ్యాస రూపంలో ఒక మహాకవి వద్దకు పంపాడు. మహాకవిగారు పొగడటమూ, తెగడటమూ కానివిధంగా తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఇలా లాభం లేదనుకొని దాన్ని ఒక సారస్వత ప్రధానమైన పత్రికకు పంపించాడు. అతను స్టాంపులూ గింపులూ పంపకపోయినా పత్రికవాళ్ళే శ్రమ తీసుకుని తిప్పి పంపించారు.

అలా అలా గోపాలం కథా సాగరంలో కెరటాల మీద అరిటాకులా కొట్టుమిట్టాడుతూ, సిగరెట్ మీద సిగరెట్ పీలుస్తూ ఊస్తూ, ఆలోచిస్తూ చిస్తూనే కుర్చీలో నిద్రలోకి జారుకున్నాడు.

గోపాలం అభిరుచుల పట్ల రాధ అంతగా సుముఖత చూపకపోయినా ఆవిడకు గోపాలం పట్ల గార్హస్థ్యబంధం తాలూకు ప్రేమోపరి విశేషమైన ఆరాధన కూడా ఉంది. ఎటొచ్చీ కళాత్మకంగా ఉన్నాననుకుంటూ కాళ్ళు భూమిమీద ఆనకుండా ఏదో లోకాలలో విహరించే స్వభావం కాదు ఆమెది. తన పరిధీ, విధ్యుక్త ధర్మం వేరనీ, తను శ్రమించి గోపాలం, పిల్లల ఆలనా పాలనా సర్వతో సమగ్రంగా నెరవేర్చటం ధ్యేయంగా మనుగడ సాగించాలనీ ఆవిడ ఆశయం.


ఆ మధ్యన గోపాలం రాధమ్మను సుఖపెట్టడానికి ఓ వంటమనిషిని చూడమన్నాడు. 'చిన్న ఇల్లూ, చిన్న కారూ, చిన్న హోదాలూ అమరినాయి. ఇంతమటుకు బాగానే ఉంది. అయ్యగారు ఇంగ్లండు నుంచి తిరిగి వచ్చిన తరవాత చిన్న సీసాలు కూడా మధ్య మధ్యన వస్తున్నాయి. ఇంక ఒక చిన్న వంటావిడ కూడా వస్తే ఇహ ఇంటావిడ పని ...' అని చలోక్తిగా అన్నది రాధమ్మ. అసలు సంగతి — తనకు అన్ని పనులు స్వయంగా చేసుకోవటంలోనే అనిర్వచనీయమైన ఆనందం.

అంతటికి కాలింగ్‌బెల్ మోగటంతో రాధమ్మ పక్కవిహించి లేచింది. గోపాలం గది తలుపు తీసే ఉంది. ట్యూబులైటు దేదీప్యమానంగా, గోపాలం ఆశాకిరణాల్లా వెలుగును విరజిమ్ముతూంది. సీలింగ్ ఫాన్ హోరు పెట్టి అతని ఆత్మ ఘోషలా తిరుగుతూంది. రాధమ్మ పీఠీతలుపు తీసి వచ్చి చూస్తే గోపాలం కుర్చీలోనే గురక పెట్టి నిద్దర పోతున్నాడు. ఆష్‌ట్రే కింద మూడు అరతావు కాగితాలు రెపరెప లాడుతున్నాయి, కొత్తగా రెక్కలు వచ్చి ఎగరటానికి ప్రయత్నించే పక్షికూనల్లా. రాధమ్మ ఆ అయిదున్నర పేజీలూ చకచకా చదివేసింది. చదివి గోపాలాన్ని లేపింది. ''మొహం కడుక్కుంటారా? కాఫీ అయిపోయింది'' అన్నది. గోపాలం లేచి పక్కమీదికి పోయి పడుకున్నాడు.

కాఫీ కలుపుతూ రాధమ్మ తను చదివిందాన్ని గురించి ఆలోచించసాగింది. అతని రచనలో అణువణువునా— అంటే ప్రత్యక్షరంలోనూ ఇరవైనాలుగు కాకపోయినా ఇరవైమూడు కారెట్ల బంగారం లాంటి సత్యం కరిగించి పోసినట్లు తొణికిసలాడుతూంది. నలుగురికీ తెలియని విషయాలు చెప్పబడ్డాయి. కాని, ఒక కథగా ప్రచురణార్హత పొందే సూచనలు కనపడ్డం లేదు. ఏది ఎలా ఉన్నా గోపాలం కళాసాగర మథనంలో చవి చూసిన హాలాహలాన్ని వెళ్ళగక్కేందుకు శ్రమ పడ్డాడు. మరి అమృతాస్వాదనం అతని అనుభవంలో ఉందో, లేదో? గోపాలం ఎంత కర్మసిద్ధాంతి అయినా ఈ రచన ద్వారా అతని మానసిక వ్యథ నిండు బాల్చీలో పై వరసను చిల్లు పడితే వెలువడే జలధారలాగా ప్రకటితం అవుతూంది. మరి కథలో పతాక సన్నివేశంకూడా కనపట్టం లేదు. చివర్లో జెండాబొమ్మ గియ్యాలిలాగుంది.

మొత్తంమీద ఇంకో మూడు రాత్రులు క్రమపడి కథ ఏదోలా అయిందనిపించి స్వచ్ఛమైన ప్రతిని తయారుచేసి, ఎందుకైనా మంచిదని స్టాంపులు అంటించి స్వంత చిరునామా వ్రాసిన కవరుకూడా జత కూర్చి చంద్రశేఖరం ద్వారా ఉవాచ ఆత్మకథను పోస్టు

# అండమాన్‌కు ఆంధ్ర ప్రముఖుల స్నేహయాత్ర



ద్వీపాంతరవాసం చేస్తూ, ఆంధ్ర ప్రజల సాహిత్య సాంస్కృతిక రంగాలలో ఓపినంతమట్టుకు కృషి చేస్తూన్న అండమాన్ ఆంధ్ర అసోసియేషన్ ఇక్కడి ఆంధ్ర ప్రజలను కలుసుకోవాలని ఇటీవల పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు సత్యనారాయణరావు, నాగేశ్వరరావు, అప్పలనాయుడు, ప్రసాదరావుగార్లు మా ద్వీపానికి స్నేహ పర్యటనను చేశారు.

ఈ సందర్భంగా ఇక్కడ ఉంటున్న ఆంధ్ర ప్రముఖులు, ఆంధ్ర అసోసియేషన్ వారు తమ సాధకబాధకాలను వివరించి, ప్రభుత్వపరంగా, ఆంధ్ర ప్రజల పరంగా తమకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ప్రధానంగా తెలుగు దేశం నుంచి అండమాన్‌కు వెళ్లే ఆంధ్రప్రజల సౌకర్యార్థం విశాఖపట్టణం నుంచి అండమాన్‌కు నౌకా సౌకర్యం కలిగించాలని, ఆంధ్ర ప్రభుత్వం పక్షాన అండమాన్‌లో నివసిస్తూన్న తెలుగు ప్రజల సాహిత్య సాంస్కృతిక రంగాల అభివృద్ధికి సహకారం అందించాలనీ, తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అండమాన్‌లో శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణానికి నిధులు ఇప్పించాలనీ కోరారు.

ఈ సందర్భంగా ఇక్కడి ప్రభుత్వ పక్షంగా కొంత పని జరుగుతున్నట్లు తెలిసి మేము ఆనందిస్తున్నాము.

—బి. వి. కృష్ణారావు

(ప్రధాన కార్యదర్శి, అండమాన్ ఆంధ్ర అసోసియేషన్, పోర్ట్ బ్లెయర్)



సజీవ నౌకలు

ఫొటోలు — జె. ఎస్. ఆర్. మూర్తి (బెంగుళూరు)

ఫీసు వారికి రిజిస్ట్రీఖర్చులతో సహా సమర్పణ చేశాడు.

అంతకు ముందే గోపాలం ఆఫీసుకు వెళ్లిన టైములో ఆ కథలోని ముఖ్యాంశాలను వ్రాసి తోడుగా ఒక ఉత్తరం జోడించి రాధమ్మ తన స్నేహితురాలైన ఒక రచయిత్రికి పంపింది.

త్వరలోనే గోపాలం ఆత్మకథ తల్లిని వెతుక్కుంటున్న వంటివాడిలాగా అతన్ని చేరుకుంది.

అపజయాలను ఖాతరు చెయ్యని గోపాలం మరో పరిశోధనాకార్యంలో తలమునకలుగా ఉన్నాడు. ఈ దఫా కామన్ స్క్రిప్టుమీద రిసెర్చి మొదలెట్టాడు. దేవనాగరి లిపిలోనే భారతీయ భాషలన్నిటినీ వ్రాయటానికి కావలసిన చేర్పుళ్లు, మార్పుళ్లు పరిశీలించసాగాడు. దానికోసం ప్రస్తుతం రికగ్నైజ్ చేయబడిన పదిహేను భాషల అక్షర గుణింతాలు చాలా శ్రమపడి సేకరించాడు. తెలుగు, అరవం, కన్నడం, మలయాళం భాషలలో ఉన్న దీర్ఘ 'ఎ', 'ఒ'లు హిందీ, ఇత్యాది భాషలలో లేవు. వాటి కోసం దేవనాగరిలో కొత్త అక్షరాలు ప్రవేశపెట్టాలని ప్రతిపాదించాడు. ఇంకా ఇలాగే మరికొన్ని ప్రతిపాదనలు ఇతర భాషల కోసం చేశాడు. అంతేకాక పదిహేను భాషలనూ ద్వైతభావం లేకుండా (అన్ - అంబిగ్యుయస్‌గా) ఇంగ్లీషు స్క్రిప్టులో వ్రాసే ఒక విధానాన్నికూడా ఆలోచించాడు. ఈ మధ్యను ఇదే పనిగా కష్టపడుతున్నాడు.

ఒకనాడు సాయంత్రం ఆఫీసునుంచి వచ్చి కాఫీ ఫలహారాలు పూర్తిచేసి తన గొడవలో పడి ఉన్న గోపాలం గదిలోకి వచ్చి ఓ పత్రిక టేబుల్‌మీద పెట్టి, "మహాశయా, మీ ప్రతిభ పత్రికెక్కింది" అంది రాధ.

'ఏమిటి' అన్నట్లు తలెత్తి చూశాడు గోపాలం.

"అందులో 'కథాశాస్త్రి' కథ చదవండి. ఆ శాస్త్రి ఎవరో అన్నీ మీ బుద్ధులే" అన్నది రాధ, పొర్లివస్తున్న నవ్వాపుకుంటూ.

స్క్రిప్టు గొడవను పక్కకు నెట్టి పత్రిక తీశాడు.

ఆశ్చర్యం! కథలో హీరోకి అన్నీ తన క్వాలిఫికేషన్లూ, తన ఎక్స్‌పీరియన్సే ఉన్నాయి. అఛీవ్‌మెంట్సుకూడా తనవిగానే ఉన్నాయి. ఎటొచ్చీ హీరో పేరు మారింది. కాకపోతే రసపోషణార్థం చాలా సన్నివేశాలు సృష్టించబడ్డాయి. వాతావరణ సృష్టి కోసం సైజ వారీగా మరికొన్ని పాత్రలు కూడా వచ్చినాయి. హీరోగారు కళాశిఖరారోహణం కోసం పెళ్లి చేసుకోలేదు. ఆయన పేరు ప్రతిష్ఠలు తిరుపతి కొండల్లాగా పేరుకుపోయినాయి. గోపాలం మనసు ఇండియాలో ఎక్కడా లేనంత పెద్ద భవనాల ఆఖరి అంతస్తులో విహరిస్తోంది. కథ చదవటం మాని ఆలోచనలో పడ్డాడు గోపాలం.

ఎవరో రచయిత్రి వ్రాసింది కథ. కానీ, ఈ వివరాలన్నీ ఎలా తెలిసినాయో? మూలంలో తను పంపగా తిరిగి వచ్చిన కథకీ, దీనికీ భేదం చాలా తక్కువ. అతను విభిన్న వస్తువులలో ఉండే ఎలక్ట్రాన్లూ, ప్రోటాన్లూ, న్యూట్రాన్లూ ఒక లాంటివే అన్న రీతిగా సత్య సమన్వయం చేశాడు. ఎటొచ్చీ ఈ కథలో శిల్పం బంగారం లాగ మెరుస్తోంది. తన కథలో కఠోర సత్యం సీసంలాగా భారంగా, అనుద్ధరణీయంగా అడుగున పడిపోయింది. ఎవరో తనను గురించి బాగా తెలిసినవాళ్లే కథ వ్రాసినట్లు తెలుస్తోంది.

గోపాలం మనసులో ఏదో అనుమానం మెదిలింది. "రాధ" అన్నాడు. "ఏమిటండీ" అంటూ రాధ వచ్చింది. "ఈ రచయిత్రి నీకు తెలుసా" అన్నాడు. రాధ అంత తెలివితక్కువది కాదు. ఎక్కడా అనుమానానికైనా ఆస్కారం లేకుండా "నాకు తెలియదండీ" అన్నది.

సిగరెట్ దమ్ము లాగి గోపాలం కథ మొదటినుంచీ మళ్లీ ఆరంభించాడు— హీరో పేరు తిరుమలేశ. కథాశిల్పం మహోన్నతం. ముఖ్యంగా గోపాలం మనసు ఆకట్టుకుపోయింది.

తిరుమలేశ సంగీతశాస్త్రం మీద ఒక ఉద్గ్రంథం ప్రచురించాడు. కొత్త రాగాలను ప్రవేశపెడుతూ భక్తిపరములైన చాలా కీర్తనలు వ్రాశాడు. చాలా మంది శిష్యుల్ని పైకి తీసుకొచ్చాడు. రేడియోలో వాళ్లంతా అతని కీర్తనలు పాడారు. ముఖ్యంగా అతని ప్రియశిష్యుడు—అతని పేరూ గోపాలమే— గురువుగారిలాగా అన్ని కళలలోనూ ఉద్దండపిండం అయినాడు. గోపాలం తిరుమలేశకీర్తనలునేషనల్ ప్రోగ్రామ్‌లో పాడాడు. తిరుమలేశ, గోపాలం చాలా సభల్లో లయవిన్యాసాలు చేశారు. గురుశిష్యుల సంవాదాల ద్వారా కళారంగంలో పురోగమనానికి పనికివచ్చే ఉపదేశాలు కూడా వ్యక్తీకరించ బడినాయి. తిరుమలేశ చాలా కవిసమ్మేళనాలలో పాల్గొన్నాడు. అత్యధిక సంఖ్యలో సన్మానాలూ, ప్రశంసా పత్రాలూ అందుకున్నాడు. సంగీత నాటక అకాడెమీ అవార్డూ, సాహిత్య అకాడెమీ అవార్డూ గడించాడు. భారత ప్రభుత్వ మన్ననలూ పొందాడు. పద్మశ్రీ అయినాడు. తరవాత పద్మభూషణుడు కూడా అయినాడు.

మన గోపాలం ఆ అవార్డులూ, సన్మానాలూ, ప్రశంసాపత్రాలూ తనకే వచ్చినంతగా సంబరపడ్డాడు. "రాధా, కాఫీ" అన్నాడు. కాఫీ ఇవ్వటానికి వచ్చిన రాధ అతని ముఖంలోని వెలుగును చూసి నవ్వుకుంది. కాఫీ సిప్పరిస్తూ, సిగరెట్ మధ్య మధ్యను జోడిస్తూ కథాపఠనం కంటిన్యూయించాడు.

హైదరాబాదులో రీజియనల్ రీసెర్చి లేబొరేటరీలో చిన్న ఉద్యోగంలో చేరిన తిరుమలేశ అక్కడ పనిచేస్తూనే డాక్టరేట్ తీసుకోవటమే కాకుండా, వృత్తిరీత్యాకూడా వైజ్ఞానికరంగంలో 'యురేకుడు' అయి నాలుగు మాట్లు దేశాంతరం వెళ్లి వచ్చాడు. ప్రస్తుతంలో 'సహాయ దర్శక' పదవిని అలంకరించి ఉన్నవాడై న్యూయార్క్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీ కాన్ఫరెన్స్‌కు వెళ్లాడు. సలభయ్యేడో

ఏటు అడుగిడిన తిరుమలేశ న్యూయార్క్లో కమల అనే ఒంటరి స్త్రీని కలుసుకున్నాడు. ఆమెను వివాహం చేసుకుందామని సంకల్పం కలిగినవాడై ఆ విషయం ఆమెతో ప్రస్తావించాడు. కానీ, తిరుమలేశ ఆశించిన విధంగా జరగలేదు. ఇన్నాళ్లకు ప్రేమించి, ఆ ప్రేమ విఫలమవటంలోని కష్టాన్ని అనుభవించవలసి వచ్చింది. ఇంతవరకూ ఏ రంగంలోనూ అపజయమెరగని తిరుమలేశ తనను తాను సంబాళించుకోలేక పోయాడు. ఈ ఒక్క అపజయంతో అతను సాధించినదంతా నిష్ప్రయోజనమన్న ఒక విపరీత భావం అతన్ని దొలిచి వేయసాగింది. ఆ బాధ భరించలేక తాను ఉంటున్న స్కై స్క్రేపర్ మీదినుంచి కిందికి దూకి తిరుమలేశ దారుణమైన ఆత్మహత్య చేసుకున్నాడు.

గోపాలం మనసు కకావికలం అయిపోయింది. కొంతమంది కథకులకు ఇదో రకం పిచ్చి! తమ హీరోనో, హీరోయిన్నో తామే చేజేతులా చంపేస్తారు. 'ప్చ్' అనుకున్నాడు గోపాలం.

"రాహాధాహా" అన్నాడు పూడుకుపోయిన గొంతుతో. కథ పూర్తిచేశాడని తెలుసుకుంది రాధ. "వస్తున్నా" అంది. వంటింట్లోకే వెళ్లిపోయాడు. కథ అంతా బాగానే ఉంది కాని, విషాదాంతం చేయటమూ, అందులో నేనే ఆ తిరుమలేశ అని సరిపోల్చుకుంటూ ఉండటాన ఏమిటో చాలా చికాకై పోయింది అన్నాడు.

# కొత్తపల్లి పద్మ కూచిపూడి నృత్యం

అనూచానంగా వస్తున్న నృత్య సంప్రదాయాలలో భరతనాట్యం ప్రాచీనమైనది. ఆ శాఖలోనిదే కూచిపూడి నృత్య సంప్రదాయం.

కూచిపూడి నృత్య ప్రచారానికి అనేక విధాల భక్తిశ్రద్ధలతో కృషి చేస్తున్న శ్రీ వెంపటి చినసత్యం, కూచిపూడి ఆర్ట్ అకాడెమీ సేవలు బహుధా ప్రశంసనీయాలు.

వీరివద్ద కూచిపూడి నృత్యాన్ని అభ్యసించిన చాలామంది ప్రపంచ దేశాలలో నృత్యప్రదర్శనలు ఇచ్చి గౌరవాలు అందుకొన్నారు. అటువంటి శిష్యకోటిలో కొత్తపల్లి పద్మ ఒకరు. ఈమె ఇచ్చిన నృత్య ప్రదర్శనలకు పాశ్చాత్యుల అభినందనలు లభించాయి.

ఈమె నృత్య ప్రదర్శనం ఇటీవల సోవియట్ సాంస్కృతిక కేంద్రం ఆడిటోరియంలో 'కళాప్రియ' ఆధ్వర్యంలో జరిగింది.

పూజా నృత్యం, కృష్ణ శబ్దం, పళ్లెంలో నృత్యం చేస్తున్న సన్నివేశం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. భామాకలాపం— రాగమాలిక, మిశ్ర చాపుతాళంలో ప్రదర్శించడం హుందాగా కొనసాగింది. మండూక శబ్దం, దశావతారాలు ప్రదర్శించి అందరి మన్ననలూ అందుకుంది.

పాట పాడిన పద్మిని గొంతులో శాస్త్రయుక్తమైన సంగీత స్వరాలు పలికి పద్మ నృత్యానికి అందం చేకూర్చినా, తియ్యని తెలుగు పదాలు సరిగా పలికించడంలో కాస్త శ్రమ పడ్డట్టు అనిపించింది.

శ్రీ వెంపటి చినసత్యం ఆధ్వర్యంలో సాగిన ఈ నృత్యకార్యక్రమం చక్కగా సాగి కళాప్రియులను ఆనందపరచింది. కొత్తపల్లి పద్మకు బొంబాయిలో 'సింగారమణి' బిరుదు ఇచ్చిన సందర్భంగా 'కళాప్రియ' వారు పూలమాలతో ఆమెను సత్కరించారు. వక్తలు పద్మ నటనా చాతుర్యాన్ని అభినందించి ఆశీర్వదించారు.

— ఎల్లోరా

"బాగుంది. ఆ అవార్డులు అందుకుంటున్నట్టు సంబరపట్టమూ బాగానే ఉంది. ఆ చివర ఘట్టం గురించి విచారించటం ఇంకా సొంపుగా ఉంది. మీరేం కళకోసం, శాస్త్రవిజ్ఞానం కోసం పెళ్లక్కర్లేదని మొరాయించి కూర్చోలేదుగా, గోడలూ మేడలూ దూకటానికి? చక్కగా బంగారుబాబులా



ఇరవయ్యో ఏటే అమ్మా, నాన్నా చూసిన పిల్లని దేవుడిచ్చిన భార్యగా స్వీకరించి దర్జాగా సంసారం సాగిస్తున్నారు. ఛ! ఆ శాస్త్రి (తిరుమలేశ)కీ, మీకూ పోలికేమిటి? ఒక్క పనిలో ఓడిపోతే ఎప్పుడో ముందే ఆత్మహత్య చేసుకోవాడల్లే ఉంది. ఇన్ని అపజయాలు తట్టుకుని ఇంకా పరిశోధనలు సాగిస్తున్న మీకూ, ఆ శాస్త్రికీ నన్నడిగితే అసలు పోలికే లేదు" అంది నవ్వుతూ.

రాధమ్మ చల్లని అనురాగంతో గోపాలం కాస్త తేరుకున్నాడు.

"పిక్చర్ ఫర్ చేంజ్" — గోపాలం ప్రపోజల్.

"శ్రీవారి ఆజ్ఞ శిరోధార్యం. కానీ, చూస్తున్నారుగా. ఇంకా ఇప్పుడే కూర తరుగుతున్నాను. కానీండి, చిటికెలోన అన్నంకూడా వండేస్తా."


"అదంతా వదిలేద్దూ. త్వరగా వెయ్యిలు". అంతరార్థం సువిదితం.

రమా, వాణీ, శేఖర్‌లను ముస్తాబు చేసి శేఖర్ కోసం సీసాలో పాలు పోసుకుని తనుకూడా ముస్తాబైంది రాధ.

కారు 'కాసనోవా' ముందాగింది.

మెనూ తిరగేసి గోపాలం ఆర్డరిచ్చాడు.

"టిన్ పెగ్ విస్కీ, తండూరీ చికెన్, కాఫీ బార్, టిన్ పైనాపిల్, ఓవ్ ఫ్రైడ్ రైస్, టిన్ మిక్స్‌డ్ వెజిటబుల్ ఇన్‌లోగాంకేలియే. బాదోమ్ టిన్ ఐస్ క్రీమ్." ఒయిఖన్‌తెకే సినిమా ఆర్ట్ లార్స్వరే బాడీ (అక్కణ్నించి సినిమా, తరవాత ఇంటికీ).



అతిధి మండలి...
ఫొ: ఎ. వి. ఆనంద్